వైఎస్ఆర్ కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 14 జూన్ 2026

## యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కండి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి జూన్ 13, ప్రభాతవార**

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలో చేపట్టిన "యోగాంధ్ర 2026" కార్యక్రమంలో భాగంగా నేడు1406 2026 (ఆదివారం) ఉదయం 6.00 గంటల నుండి అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం లోని ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీ మండెం లక్ష్మీ ృనరసింహస్వామి ఆలయ ఆవరణలో జిల్లా స్థాయి యోగాంధ్ర 2026 కార్యక్రమం నిర్వ హించబడును. ఈ యోగాసనాల కార్యక్రమంలో రాష్ట్ర రవాణా,యువజన మరియు క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, యోగ శిక్షకులు, యోగాభ్యాసకులు, విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొననున్నారని మంత్రి మండిపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు.

## బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ




వార్త.. 4లో

శిక్షణ కార్యక్రమంలో సూచనలు ఇస్తున్న ట్రైనర్

## పేదల సొంతింటి కలను

# సాకారం చేస్తాం

**జగనన్న కాలనీలలో జరిగిన అక్రమాలపై విచారణ కొనసాగిస్తాం**
**బాధ్యులపై క్రిమినల్ చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేస్తాం**
**రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**




**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 12, ప్రభాతవార్త**

పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వ హయాంలో హౌసింగ్ పథకం అమలులో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి అర్హులం దరికీ న్యాయం చేస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. గురువారం ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని బొల్లవరం హౌసింగ్ లేఅవుట్‌ను ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డితో కలిసి సందర్శించిన మంత్రి అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదా రులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల కు సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదని వారి జీవితానికి భద్రత, గౌరవం అన్నారు. గతం లో హౌసింగ్ పథకం అమలులో అనేక అవకతవకలు జరిగాయని, లబ్ధిదారుల ఎంపిక, ప్లాట్ల కేటాయిం పు, గృహ నిర్మాణాల నిర్వహణలో అక్రమాలు చోటుచేసుకున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. ము ఖ్యంగా మెప్మా మహిళా సంఘాలకు సంబంధించిన నిధుల వినియోగంలో సుమారు రూ.48 కోట్ల మేర గోల్‌మాల్ జరిగినట్లు ఫిర్యాదులు అందాయని, వాటిపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. వాస్త వాలను వెలికితీసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పేదల కోసం కేటాయించిన నిధుల ను దుర్వినియోగం చేసిన వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. పేదల కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి సరైన లబ్ధిదారునికే చేరాలన్నారు. గతంలో ఎక్కడైనా అన్యాయం జరిగి ఉంటే దాన్ని సరిదిద్దడం మా బాధ్యత అని అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో హౌసింగ్ కార్యక్రమం పురోగతిని వివరిస్తూ రామే శ్వరం, బొల్లవరం, మీనాపురం లేఅవుట్లలో మొత్తం 4,82,481 సెంట్ల విస్తీర్ణంలో 23,068 ప్లాట్లు అభివృద్ధి చేసినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటికే 19,924 ప్లాట్లు లబ్ధిదారులకు కేటాయించగా, మిగిలిన 3,144 ప్లాట్లను కూడా త్వరలో అర్హులైన పేదలకు అందజేస్తామని చెప్పారు. అలాగే నియోజకవర్గంలో ఇప్పటివరకు 15,043 ఇళ్లకు అనుమ తులు మంజూరు చేశామని, అందులో పట్టణ ప్రాంతాల్లో 11,655 ఇళ్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3,388 ఇళ్లు ఉన్నాయని వెల్లడించారు. రామేశ్వరం లేఅవుట్‌లో 7,647 ప్లాట్లలో 6,712, బొల్లవరం లేఅవు ట్‌లో 10,462 ప్లాట్లలో 9,373, మీనాపురం లేఅవు ట్‌లో 4,959 ప్లాట్లలో 3,839 ప్లా



ట్లు ఇప్పటికే లబ్ధిదారులకు కేటాయించినట్లు తెలిపారు. నిర్మాణ పనులు వేగవంతం చేసేం దుకు అధికా రులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేఅవు ట్లలో తాగునీరు, విద్యుత్, రహదా రులు వం టి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గృహ నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని పేర్కొన్న మంత్రి, ఇప్పటివరకు సుమారు 4.50 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మరో 4 లక్షల ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలు అందజేస్తామని వెల్లడించారు. పేదల సం క్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం అని ఇంటి స్థలం నుంచి గృహ నిర్మాణం వరకు అన్ని దశల్లో ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అనంతరం అక్కడికక్కడే అక్రమాలు చేసిన బాధ్యులపై పోలీసులకు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఒక్క అర్హుడూ ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే మా సంకల్పం" అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో హౌసింగ్ లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ..మిగతా 2వ పేజీలో

## ప్రజా దర్బార్‌లోనే

# సమస్యలకు పరిష్కారం

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, జూన్ 13, ప్రబాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండలంలోని పడమటి కోన గ్రామం బోరెడ్డి గారి పల్లెలోని.. తన సొంత నివాసంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రిదృష్టికి తీసుకువెళ్లగా, ప్రతి సమస్యను స్వయంగా విన్న మంత్రి సంబంధిత అధికారులతో మా ట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ, అందుబాటులో ఉండే నాయకుడిగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరోసారి ప్రత్యేక గుర్తింపు పొందారు.

## హత్య, దొంగతనం కేసులో

# ముద్దాయిలు అరెస్ట్

### డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్

**మైదుకూరు, జూన్ 14, ప్రభాతవార్త:**



ఇంటిలో బంగారు, వెండి ఆభరణము, ఆటో మోటార్ సైకిల్ దొంగతనం కేసులో ముద్దాయిని అరెస్ట్ చేసిన పోలీసులు

కడప జిల్లా మైదుకూరు పట్టణ పరిధిలో జరిగిన హత్య, దొంగతనం కేసులో ప్రధాన ముద్దాయిలను మీడి యా ముందు హాజరు పరిచిన డీఎస్పీ రాజేంద్రప్రసాద్, పట్టణ మున్సిపాలిటీ ఇందిరమ్మ కాలనీకి చెందిన సంపంగి నాగేంద్ర (నాగేంద్రబాబు) పెద్ద షకీలా, అదే కాలనీలో నివాసం ఉంటున్న గాలి సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పదేపదే అవమానకరంగా దూషిస్తూ అసభ్య పదజాలంతో వేధిస్తూ ఉండడంతో ఈ విషయంపై మనస్థాపానికి గురైన గాలి సుదర్శన్ రెడ్డి సంపంగి నాగేంద్రను హత్య చేయాలని ఉద్దేశంతో మనుషులో పెట్టుకొని 07,06,2026వ తేదీ తెల్లవారుజామున ఇందిరమ్మ కాలనీ శ్రీరామాలయం ఆలయం ముందు ఉన్న అరుగుపై నిద్రిస్తున్న సం పంగి నాగేంద్ర పై పదునైన మచ్చు కత్తితో దాడి చేసి హత్య చేసి పరారయ్యాడు. మృతుడి సోదరుడు సంపంగి నాగేంద్ర ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రత్యేక బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టగా 12,06,2026వ తేదీన అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మైదుకూరు పోరుమామిళ్ల రోడ్డు లోని ఎర్ర చెరువు సమీపంలో నిందితుడిని గుర్తించి పోలీసులు నిందితుడు పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు వెంబడించి అదుపులోకి తీసుకొని విచారించడంతో ..మిగతా 2వ పేజీలో

## ప్రభుత్వాలు మారినా ప్రక్షాళనకాని

# నాగుల చెరువు



**చెరువు ఆక్రమణపై దృష్టిలేదు**
**అధికారులు మారినా...ఫలితం శూన్యం**
**గత ఇరిగేషన్ డిఈ వల్లే చెరువు ఆక్రమణలు**
**చోద్యం చూస్తున్న రెవెన్యూ, ఇరిగేషన్ అదికారులు**

**బద్వేలు, జూన్ 13 ప్రభాతవార్త :**

నాగుల చెరువు ఆక్రమణలు జరుగుతున్నాయని వాటిపై దృష్టిపెట్టి వెంటనే ఆక్రమణలు తొలగించి చెరువు ప్రక్షాళన చేపట్టాలని గత 10 సంవత్సరాలుగా పత్రికలు, వామపక్షాలు , ప్రజలు గగ్గోలు పెడుతున్నా ప్రజాప్రతినిదులు గాని, అధికారులు గాని పట్టించుకోవడం లేదు. బద్వేలు పట్టణ నడిబొడ్డున ఉన్న నాగుల చెరువు ప్రక్షాళన జరుగుతుందని కొన్ని సంవత్సరాలు ప్రజలు ఎదురు చూసినప్పటికీ ప్రభుత్వాలు మారాయి తప్ప ప్రక్షాళన జరగలేదని ప్రజలు మం డపడుతున్నారు, చెరువుచుట్టూ ఉన్న ఆక్రమణలు తొలగించి నాగుల చెరువు రూపురేఖలహద్దులు ఏర్పాటు చేయాలని ఏకంగా కోర్టుకెక్కిన నాయకులు కూడా ఉన్నారు.గ తంలో బద్వేలులో పనిచేసిన ఇరిగేషన్ డిఈ కారణంగానే ఈ ఆక్రమణలు పూర్తిగా జరిగినట్లు ప్రజలు, వామపక్షాల నాయకులు చెబుతు న్నారు. ముఖ్యంగా చెరువులు, కుంటలు రెవెన్యూ పరిధిలో ఉన్నప్పటికి ఇరిగే షన్ అదికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన వారే నిర్లక్ష్యంగా ఉండడంవల్లే ఈ ఆక్రమణలు పూర్తిస్తాయిలో జరిగాయని ఆదారాలతో సహా ప్రజలు చెబుతు న్నారు. ఇప్పటికే నాగుల చెరువు 25 శాతం కబ్జాకు గురైంది. నాగులచెరువు చుట్టూ ఉన్న భూ హక్కుదారులు నెమ్మదిగా నాగుల చెరువులోకి వస్తూ ఆక్ర మిస్తూ యదేచ్ఛగా క్రయ విక్రయాలు జరుపుతున్నా ఏ ఒక్కరూ పట్టించుకో వడం లేదు. అధికారులు చూస్తున్నారు తప్ప ఏలాంటి చర్యలు చేపట్టకపో వడంతో ఒకరిని చూసి మరొకరు చెరువు కబ్జా చేస్తూ వస్తున్నారు. 10 సెంట్లు చెరువు ఆనుకుని ఉంటే 20 సెంట్లు ఆక్రమిస్తున్నారు. ఎకరా స్థలం చెరువు ఆనుకుని హక్కుదారులు ఉంటే 2 ఎకరాలు ఆక్రమించుకుని హక్కుపొందుతు న్నారు. ఇదంతా రెవెన్యూ అధికారులకు తెలిసినా పట్టించుకోకపోగా ఇరిగేషన్ అధికారులు పూర్తిగా వదిలేశారు. గతంలో ఉన్న ఇరిగేషన్ డిఈ ఏకంగా వ్యా పారం చేసి ఆక్రమించిన ప్రతి ఒక్కరి వద్ద లక్షల రూపాయలు వసూలు చేసి జెండా ఎత్తేశారు. ఇక రెవెన్యూ సిబ్బంది అయితే ఏకంగా వారితో లాలూచి పడి మామ్ముళ్లు తీసుకుని వదిలేస్తున్నారు. ఇలా ..మిగతా 2వ పేజీలో

**ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు**

వార్త.. 3లో

**బద్వేల్‌లో భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి**

వార్త.. 3లో

**ప్రజాదర్బార్ సమస్యలను పరిష్కరిస్తాం**

వార్త.. 2లో



## రక్తదానం ఎన్నో ప్రాణాలకు జీవదానం

### స్వయంగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన మంత్రి మండిపల్లి

**గాలివీడు. జూన్ 13. ప్రభాతవార్త .**



రక్తదాన శిబిరంలో పాల్గొన్న మంత్రి

రక్తదానం అనేది ఎన్నో ప్రాణాలను కాపాడే మహా దానమని కావున ప్రతి ఒక్కరు రక్తాన్ని దానం చేయాలని రాష్ట్ర రవాణా, క్రీడ, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శనివారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సేవా భావం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహించిన మేఘ రక్తదాన శిబిరా న్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల సేమియా బాధిత చిన్నారులకు కోసం సేవాభావం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఆర్య శంకర్ ముందుకు రావడం అభినందన నియమని కొనియాడారు. యువత యువకులు ప్రతి ఒక్కరు ఎడాదికి ఒక్కసారైనా రక్తాన్ని దానం చేయాలని తెలి పారు. మీరు చేసే రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడినట్లు అవుతుందని ..మిగతా 2వ పేజీలో

## జగన్ విధ్వంసం చూడలేకే

# జనం గద్దెదింపారు

**వెన్నుపోటు,అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు సిద్ధమా?**
**టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు సవాల్**

**రాజంపేట, జూన్ 13, ప్రభాతవార్త :**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగన్ మోహన్ రాజు

ప్రజా తీర్పును వెన్నుపోటు అంటారా? అసలు రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడ చింది మీరు, ప్రజల సొమ్ము వేల కోట్లు దోచుకుంది మీరు? అమరావతిని నాశనం చేసింది ఎవరు? మీ విధ్వంసాన్ని జనం భరించలేకే జగన్‌కు ఎన్నికల్లో పోటు పొడిచి గద్ద దింపారని టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు విరుచుకు పడ్డారు. వెన్నుపోటు అభివృద్ధి, సంక్షేమం పై చర్చకు తాము సిద్ధమని మీరు సిద్ధమేనా సిద్దమేనా అని సవాల్ విసిరారు. స్థానిక పార్టీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రెండేళ్ల జనరంజక పాలనకు వెన్నుపోటుకు రెండేళ్లు అని వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమ ర్శించే నైతిక హక్కు వైసిపికి లేదని మండిపడ్డారు. ముఖ్యంగా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి,ఎంపీ రఘునాథరెడ్డి విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. పేదలకు చెందాల్సిన వందల ఎకరాలు ప్రభుత్వ భూములు దోచుకొన్నది మీరు కాదా అని ప్రశ్నించారు. దోచుకున్న భూములను కాపాడుకునేందుకు కోర్టుకు వెళ్లింది ఎవరని ప్రశ్నించారు. అన్నమయ్య ప్రాజెక్టు ధ్వంసం జరిగింది ఎవరి హయాంలో అని నిలదీశారు. కనీసం ప్రాజెక్టును పునరుద్ధరించారా అని ప్రశ్నించారు. అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధి తులు రెండేళ్లు నరకం చూసారని కనీస సౌకర్యాలు కూడా చేయలేకపోయిన ఘోరమైన ప్రభుత్వం వైసిపి అని విరుచుకుపడ్డారు. రాష్ట్ర రాజధాని అమరావతికి మద్దతు పలికి అధికారం వస్తునే మూడు రాజధా నులు అని ప్రజలకు వెన్నుపోటు పొడిచింది ఎవరని ప్రశ్నించారు. పరిపాలన వికేంద్రీకరణ పేరుతో మూ డు రాజధానులు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని ఏమీ చేయకుండా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి వెన్నుపోటు పొడిచింది ఎవరిని అడిగారు. నేడు సిగ్గు లేకుండా మావిగన్ పేరుతో కొత్త రాజధాని నినా దాన్ని జగన్ చేయడం సిగ్గుచేటు అన్నారు.ప్రజలు అధికారం ఇస్తే సుపరిపాలన చేయకుండా జనం సొ మ్ము దోచుకునే పాలన సాగించి వేలకోట్లరూపాయలు ప్రజల సొమ్ము దోచుకున్నది ..మిగతా 2వ పేజీలో

## 20న మదనపల్లెకు

# ముఖ్యమంత్రి రాక

**అభివృద్ధి పనులకు సిఎంచే శ్రీకారం**
**ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే**

**మదనపల్లె, జూన్ 13 ప్రభాతవార్త :**



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్‌లు

ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఈనెల 20న మ దనపల్లె నియోజకవర్గంలో పర్య టించనున్నారు. ఈ మేరకు శని వారం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కు మార్, ఎమ్మెల్యే షాజహాన్ బాషా లు సిఎం పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. ప్రధానంగా ము ఖ్యమంత్రిచే వేంపల్లి వద్ద ఉన్న కదిరమ్మ, వెంకటమ్మ చెరువులను అనుసంధానం, సిటిఎం డబుల్‌రోడ్డు నిర్మాణానికి పూజ, అగ్రికల్చర్ యూనివర్శిటి నిర్మాణానికి భూమిపూజ, చిత్తూరు బస్టాండులో ఉన్న నేతాజి విగ్రహావిష్కరణ. పేదలకు ఇండ్లపట్టాల పంపిణీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండేళ్ళలో ముఖ్యమంత్రి తొలిసారిగా మదనపల్లె నియోజకవర్గంలో పర్యటించనున్నారు. జిల్లా కేంద్రంగా మదనపల్లెను ప్రకటించిన తరువాత ముఖ్యమంత్రి మదనపల్లెకు విచ్చేస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటనపై కూటమి ప్రభుత్వం నాయకులు పలు ఆశలు పెట్టుకొన్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చేందుకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సిద్దం అవుతున్నార. ప్రధానంగా పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు రోడ్ల వెడల్పు, ఆర్టీసి బస్టాండు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం, బాహుదా, బుగ్గకాలువల మీదుగా ఉన్న పాతబడిన కల్వర్టుల నిర్మాణానికి నిధులు, మదనపల్లె- నిమ్మ నపల్లె, మదనపల్లె-రామసముద్రంకు డబుల్‌రోడ్డు నిర్మాణానికి నిధులు ఇంకా పలు అభివృద్ధి పనులకు సంబంధించి ముఖ్యమంత్రి ద్వారా నిధులు మంజూరు చేయించుకునేందుకు ఎమ్మెల్యే సన్నద్ధం అవుతున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, తహశీల్దార్ మాధవి, ఇరిగేషన్, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ ర్యాలీ విజయంతో

# టీడీపీకి భయం పట్టుకుంది

**ఆరోపణలు కాదు.. అభివృద్ధిపై చర్చకు రండి**
**ప్రజల మద్దతు మా వైపు ఉంది.. డైవర్షన్ రాజకీయాలు ఆపాలి**
**అవినాష్ రెడ్డిపై ఆరోపణలకు ఆధారాలు చూపాలి**
**నిన్నటి వైసీపీ ర్యాలీ విజయంతో తట్టుకోలేకే ఆరోపణలు**
**మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్**

వార్త.. 2లో



# జనం గద్దెదింపారు

మొదటి పేజీ తరువాయి

జగన్ కాదా అని ప్రశ్నించారు. ఐదేళ్లలో రాజంపేట నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఒంటిమిట్ట ఎత్తిపోతల పథకం పనులు నాసిరకంగా చేసి నాశనం చేసింది ఎవరని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే 13 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచింది అని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు వేసామన్నారు. ముఖ్యమైన రహదారులన్నీ అభివృద్ధి చేశామన్నారు. పంచాయతీ ఖాతాల్లో నిధులు మళ్లించి గ్రామ స్వరాజ్య పాలనకు వెన్నుపోటు పొడిచింది జగన్ కాదా అని ప్రశ్నించారు. కూటమి పాలన వచ్చిన తర్వాత పంచాయతీలకు నిధులు పుష్కలంగా మంజూరు చేసి అభివృద్ధి పనులు చేస్తున్నామని గుర్తుంచుకోవాలన్నారు. సహజ సంపద ఇసుకను దోచుకొని వేల కోట్లు దండుకున్న వైసీపీ ఎక్కడ ,ప్రజలకు ఉచితంగా ఇసుక అందజేస్తున్న కుటుంబ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతికహక్కు వైసీపీకి లేదని చెప్పారు. రాష్ట్ర రాజధానిని మీరు స్మశానం చేస్తే కూటమి ప్రభుత్వం దేశమంతా చూసేలా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. జగన్ అహంకార పాలన చేస్తే కూటమి ప్రజాపాలన చేస్తోందని పునరుద్ఘాటించారు.వైసిపి విధ్వంసం చేస్తే కూటమి ప్రభుత్వం పునరుద్ధరణ చేస్తుందని వివరించారు. వైకాపాది తుగ్లక్ పాలన అయితే తెదేపాది ప్రజా రంజక పాలన అన్నారు. జగన్ ది క్విడ్ పోకో బెదిరింపులు, చంద్రబాబుని నమ్మి పెట్టుబడుల ప్రవాహం వస్తోందని వివరించారు.ఈ సమావేశంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,మాజీ డైరెక్టర్ మోదుగుల పెంచలయ్య,మార్కెట్ కమిటీ ఛైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, ఎద్దుల విజయసాగర్,మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు, ఒంటిమిట్ట సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు, ఫీ ఫోర్ మార్గదర్శకులు ఉద్దండం సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ సమస్యలను పరిష్కరిస్తాం

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మదనపల్లె, జూన్ 13 ప్రభాతవార్త : ప్రజాదర్బార్‌లో ప్రజలు విన్నవించిన సమస్యలను సత్వరం పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం ఉదయం ఎమ్మెల్యే నివాసం వద్ద జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజలు వివిధ సమస్యలను అర్జీల రూపంలో ప్రజలు విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు విన్నవించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు. సమస్యను బట్టి గడువులోపల పరిష్కరిస్తామన్నారు. మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాలకు చెందిన ప్రజలు ప్రజాదర్బార్‌లో పలు సమస్యలను విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌తో కలిసి ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు అధికారులు, మాజీ సర్పంచ్ ప్రభాకర్, రెడ్డప్ప, డైరెక్టర్ శ్యామలమ్మ, శంకర్ నాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం సంక్షేమానికి కృషి చేస్తా

### పట్టణ అధ్యక్షులు రెడ్డిశేఖర్



మదనపల్లె, జూన్ 13 ప్రభాతవార్త : వడ్డెర సంఘం సంక్షేమానికి శాయశక్తులా కృషి చేస్తానని పట్టణ అధ్యక్షులు ఇడిగొట్టి రెడ్డిశేఖం (డ్యాన్స్ రెడ్డప్ప) తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం జరిగిన సమావేశంలో వడ్డెరులు తనను వడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారన్నారు. వారి సంక్షేమానికి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో శాయశక్తులా కృషిచేస్తానన్నారు. నిరుపేదలైన వడ్డెరులకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు మంజూరు చేయిస్తానన్నారు. అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలాచర్యలు తీసుకొంటానన్నారు. వడ్డెర సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెలుతానన్నారు. తాను ఇప్పటికే మార్కెట్‌యార్డు డైరెక్టర్‌గా, ఒకటవ వార్డు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నానన్నారు. వడ్డెరులకు అందుబాటులో ఉండి అన్ని విధాల కృషి చేస్తానన్నారు.

## రక్తదానం ఎన్నో ప్రాణాలకు జీవదానం

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఏదో విధంగా సేవా కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు.అందుకు అనుగుణంగా ఆయనే స్వ యంగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మరణించిన ఎగువగొట్టివీడులోని టిడిపి సీనియర్ నాయకులు ప్రభాకర్ నాయిని కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు హేమ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై మహిళలకు అవగాహన కార్యక్రమం



కలికిరి, జూన్ 13, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంట పల్లె పంచాయతీ పాత హరిజనవాడలో శనివారం కలికిరి సీఐ అనిల్‌కుమార్ పర్యవేక్షణలో పోలీసులు సైబర్ నేరాలపై మహిళలకు, గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగరాజు మాట్లాడుతూ గ్రామాలలో మహిళలు తమ పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదే విధంగా మహిళలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. హెడ్ కానిస్టేబుల్ రామచంద్ర మాట్లాడుతూ మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదన్నారు. ఎవరైనా మైనర్లకు తాళాలు ఇచ్చి వారు ప్రమాదాలకు గురి చేస్తే వాహన యజ మానుల పై, మైనర్లపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కానిస్టేబుల్ విజయకుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ద్విచక్ర వాహనదారులు ఇళ్ల వద్దకు వచ్చి ఏదైనా సమాచారం అడిగి మెడలోని బంగారు గొలుసులు దోచుకెళ్లే ప్రయత్నాలు చేస్తారని అలాంటి వ్యక్తులపై మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మాజీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కానిస్టేబుళ్లు కె.విజయ్‌కుమార్, రమణ, హోంగార్డు రామాంజులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రానికి చేరుకున్న వేరుశనగ విత్తనాలు



కలికిరి, జూన్ 13, ప్రభాతవార్త: మండలంలోని చీకటిపల్లి పంచాయతీలో ఉన్న రైతు సేవా కేంద్రానికి ప్రభుత్వం సబ్సిడీతో సరఫరా చేసే వేరుశనగ విత్తనాలు చేరుకున్నాయి. చీకటిపల్లి పంచాయతీ రైతు సేవా కేంద్రానికి 200 బ్యాగులు కే-6 వేరుశనగ విత్తనాలు వచ్చినట్లు అగ్రికల్చర్ అసిస్టెంట్ చరణ్‌కుమార్ తెలిపారు. విత్తనాలు పంపిణీ చేసేందుకు రైతులు నమోదు చేసుకోవాలని తెలపడంతో రైతులు రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకుంటున్నారు. ఇప్పటికే కలికిరి మండల వ్యవసాయాధికారిణి హేమలత మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతులు పంచాయతీల ఆయా రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారిణి కోరారు.

# హత్య, దొంగతనం కేసులో ముద్దాయిలు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి



పోలీసుల అరెస్ట్ చేసిన నిందితులు ఇందిరమ్మ కాలనీ హత్య చేసిన ముద్దాయి, ఆటో మరియు మోటార్ సైకిల్ దొంగతనం చేసిన ముద్దాయి

నిందితుడు నేరానికి సంబంధించిన వివరాలను వెల్లడించగా అతను హత్యకు ఉపయోగించిన మచ్చు కత్తి స్వాధీనం చేసుకొని చట్టపరమైన విధానాల ప్రకారం న్యాయస్థానం ముందు హాజరు పరుస్తామని తెలిపారు.

**ఆటో మరియు మోటార్ సైకిల్ దొంగతనం వ్యక్తిని అరెస్ట్,**

మైదుకూరు పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ముద్దాయి ఇడగొట్టు రాఘవేంద్ర (గండి వీరాంజనేయులు) (36 సం),తండ్రి శ్రీరాములు వృత్తి కూలి ముద్దాయి వద్ద నుండి ఆటో మరియు మోటార్ సైకిల్ స్వాధీన పరచుకున్నారు. వాటి విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుంది. ముద్దాయి నేర చరిత్ర ఇడగొట్టు రాఘవేంద్ర పై మూడు కేసులలో ముద్దాయి మరియు ఇతని పైన ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు సస్పెక్ట్ సీట్ కూడా ఉన్నది. కేసులను ఛేదించి ముద్దాయిలను అదుపులోకి తీసుకొని దొంగలించిన బంగారు వెండి మరియు ఆటో మోటార్ సైకిల్స్ స్వాధీనం చేసుకున్నారు.

**ఇంటిలో బంగారు, వెండి ఆభరణముల దొంగతనం మరియు ఆటో మోటార్ సైకిల్ దొంగతనం చేసిన వ్యక్తులు అరెస్టు,**

ముద్దాయి నల్లపునేని గోవిందు(19 సం), తండ్రి ఆదినారాయణ వృత్తి పాల వ్యాపారం మైదుకూరు పట్టణ మహబూబ్ నగర్ నందు భూమిరెడ్డి పెద్ద మాదన్న గారి రమణమ్మ భర్త కొండయ్య వారి ఇంటికి ప్రతిరోజు పాలు పోస్తూ ఆమె ఇంట్లో ఉన్న ఇంటికి సంబంధించిన రెండు సెట్ల తాళాలు గమనించి ఒక సెట్టు తాళం తీసుకువెళ్లి 0606 2026వ తేదీన ఇంటికి తాళం వేసి కూలి పనికి వెళ్లి ఉండగా అది గమనించిన ముద్దాయి ఇంటి తాళం తీసి ఇంట్లో ఉన్న బంగారు వెండి ఆభరణములు దొంగతనం చేయడం జరిగింది. విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి జూన్ నెల 13వ తేదీన ఉదయం ఏడు గంటల సమయంలో కడప జిల్లా మైదుకూరు టౌన్ మైదుకూరు ప్రొద్దుటూరు మెయిన్ రోడ్ లోని కేసి కాల్వ కల్వర్టు వద్ద అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ముద్దాయి నలపనేని గోవిందు 2025 సంవత్సరంలో ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు దొంగతనముల కేసులో కూడా ముద్దాయిగా ఉన్నట్లు తెలిపారు ముద్దాయి వద్ద నుండి స్వాధీన పరుచుకున్న బంగారు ఆభరణములు డాలర్ కలిగిన బంగారు చైను బరువు సుమారు 25 గ్రాములు, మూడు ఉంగరాలు సుమారు 6 గ్రాములు, ఒక జత కమ్మలు మరియు చెవి చెట్లు 7 గ్రాములు, రెండు జతల కమ్మలు 7 గ్రాములు, ఒక జత చెంప చారలు 5 గ్రాములు, ఒక జత మాటీలు 2 గ్రాములు, రెండు జతల వెండి పట్టీలు 76 గ్రాములు, ఒక వెండి మొలతాడు 79 గ్రాములు, రెండు వెండి గిన్నెలు 20 గ్రాములు బంగారు సుమారు 52 గ్రాముల ఆభరణములు విలువ 7,50,000 మరియు వెండి సుమారు 175 గ్రాములు విలువ సుమారు 50000 రూపాయలు అతని వద్ద నుండి స్వాధీనపరచుకున్నారు. మైదుకూరు ఎస్‌డిపిఓ జి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె రమణారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసులు కె.చిరంజీవి, కె.వెంకటరమణ, ఏఎస్ఐ శివప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ శివ భాస్కర్ రెడ్డి, పి సీలు నవీన్ కుమార్ , పకీరప్ప తదితరులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పట్టణ సీసీ కెమెరాల పర్యవేక్షణ, మైదుకూరు అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ దర్యాప్తు తో కేసులు చేదించిన వారిని మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ అభినందించారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై ప్రభుత్వం మోనం ఎందుకు ?

### తమిళనాడు తరహాలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి

### మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్



పీలేరు జూన్ 13 ప్రభాతవార్త: భారతదేశంలోని తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి అనేక రాష్ట్రాలు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించడానికి ప్రత్యేక చట్టాలు, ఫీజు నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపశమనం కల్పిస్తున్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరించడం ఆందోళనకరమని మాలమహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల ఫీజులను నియంత్రించే చట్టాన్ని వెంటనే తీసుకురావాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతున్నప్పటికీ ప్రభుత్వం ఎటువంటి నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీని అరికట్టాల్సిన ప్రభుత్వం, వాటిని నియంత్రించకుండా ఉండటం వెనుక కారణం ఏమిటని ప్రశ్నించారు. తమిళనాడు తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో స్వతంత్ర ఫీజు నియంత్రణ కమిషన్ ఏర్పాటు చేయాలి ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల గరిష్ఠ ఫీజులను ప్రభుత్వం నిర్ణయించాలి అక్రమ ఫీజులు, డొనేషన్లు, బిల్డింగ్ ఫండ్లు, ఇతర రహస్య వసూళ్లను నిషేధించాలి. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి నాణ్యమైన ఉచిత విద్య అందించాలి. "విద్య హక్కు – వ్యాపారం కాదు" "కార్పొరేట్ విద్యా దోపిడీకి చెక్ పెట్టండి – ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# ఆటో చార్జీలు పెంచక తప్పదు : బోదేశా వల్లి



ఎం.నరసింహ ప్రసాద్ నియామక పత్రాన్ని రత్న కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు.

పీలేరు జూన్ 13 ప్రభాతవార్త: ఐఎన్‌టియుసి ఆటో యూనియన్ సమావేశం ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఐఎన్‌టియుసి అధ్యక్షులు రత్నకుమార్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బోదేశావల్లి ఆధ్వర్యంలో శనివారం వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఎంసి డైరెక్టర్ పీలేరు ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు పురం రామ్మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ ధరల వల్ల ఆటో చార్జీలు కూడా విధి లేని పరిస్థితుల్లో బిస్మిల్లా ఆటో యూనియన్ నాయకులు బోదేశావల్లి కోరిక మేరకు పీలేరు పట్టణంలో ఆటో చార్జీలు పెంచడం జరిగిందని. పట్టణప్రజలు పెద్ద మనసుతో అర్థం చేసుకోవాలని అన్నారు. బోధిశావల్లి మాట్లాడుతూ పీలేరు పట్టణంలో ఆటో యూనియన్ నాయకులు అందరూ ఐకమత్యంగా ఉండి తప్పనిసరిగా ఆటోచోదకులు యూనిఫామ్, ఆటో పోలీస్ నెంబర్ కలిగిన స్టిక్కర్ కచ్చితంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పెట్రోల్ డీజిల్ పెరగడం వలన గత్యంతరం లేక ఆటో చార్జీలను పెంచుతున్నామని పట్టణ ప్రజలు అర్థం చేసుకోవాలని ఆటో చోదకులకు ప్రభుత్వం నుంచిరావలసిన కనీస సౌకర్యాల పథకాల గురించి ఐ ఎన్ టియుసి తరఫున ప్రభుత్వానికి నివేదిస్తానని అన్నారు. ఈ సందర్భంగా అతిథుల నుండి పీలేరు పట్టణ ఉపాధ్యక్షులుగా కార్యదర్శులుగా నియామక పత్రాలను అందజేశారు. ఐఎన్‌టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం.నరసింహ ప్రసాద్ నియామక పత్రాన్ని రత్న కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతలు నిస్వార్థంగా త్రికరణ శుద్ధిగా పనిచేస్తానని నా పరిధిలోకి వచ్చిన ఎలాంటి సమస్య అయినా ఐఎన్‌టియుసి తరపున మూడు జిల్లాల్లో సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తానని నాకు ఈ బాధ్యత అప్పగించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు కి చెందిన బిస్మిల్లా ఆటో యూనియన్ నాయకులు ఆటోచోదకులు అధిక సంఖ్యలో పాల్గొని నరసింహ ప్రసాద్కు ప్రశంసలు తెలియజేశారు.

# టీడీపీకి భయం పట్టుకుంది

మొదటి పేజీ తరువాయి

పులివెందుల, జూన్ 13, ప్రభాతవార్త : నిన్న నిర్వహించిన ర్యాలీ విజయవంతం కావడంతో టీడీపీ నాయకులు దిక్కుతోచని స్థితిలో లేనిపోని ఆరోపణలు చేస్తూ డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆరోపించారు. పట్టణంలోనీ స్థానిక జగన్ క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిపై టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలను ఖండించారు. రిమోట్ ఏరియాగా ఉన్న పులివెందుల ప్రాంతాన్ని ప్రజల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ కుటుంబానిదేనని వరప్రసాద్ పేర్కొన్నారు. అధికార మదంతో అక్రమ ఆరోపణలు చేస్తూ పులివెందుల ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని టీడీపీ నాయకులపై విమర్శలు చేశారు.ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నిజాయితీపై తమకు పూర్తి నమ్మకం ఉందని, అందుకే ఆయనపై చేస్తున్న ఆరోపణలపై ప్రమాణానికి సిద్ధమని సవాల్ విసిరినా ఇప్పటివరకు టీడీపీ నాయకుల నుంచి స్పందన రాలేదని అన్నారు.మెడికల్ కాలేజీ నిర్మాణంలో నిబంధనల ప్రకారమే మెటీరియల్ వినియోగం జరిగిందని వరప్రసాద్ తెలిపారు. ఇంజినీర్ల సూచనల మేరకు నిబంధనలకు అనుగుణంగా ఉన్న క్రషర్ నుంచే కంకరను తీసుకున్నారని, వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు.గతంలో కూడా చక్రాయపేట ప్రాంతంలో చోటుచేసుకున్న పరిణామాలను గుర్తు చేస్తూ టీడీపీ నాయకుల తీరుపై ఆయన విమర్శలు చేశారు. రాజకీయ విమర్శలు చేసే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.విశ్వనాథరెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, తమ మధ్య అంత సాన్నిహిత్యం లేదని, రాజకీయ పరిపక్వతతో మాట్లాడాలని సూచించారు. వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదన్నారు.మూడు పార్టీలు కలిసి నిర్వహించిన కార్యక్రమానికి పరిమిత సంఖ్యలో ప్రజలు హాజరయ్యారని, వైసీపీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీకి వేలాది మంది తరలివచ్చారని వరప్రసాద్ పేర్కొన్నారు. ప్రజల మద్దతు తమకు ఉందన్నారు. మున్సిపాలిటీలో అధికారుల కొరతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అభివృద్ధి పనులు నిలిచిపో యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ హయాంలో మున్సిపా లిటీకి రెండుసార్లు అవార్డులు వచ్చాయని, ప్రస్తుతం పాలన గాడి తప్పిందని విమర్శించారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సొంత నిధులతో పాటు ఎంపీ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. అనంతరం వైసీపీ సీనియర్ నాయకుడు కోడి రమణ మాట్లా డుతూ ఇసుక వ్యవహారంపై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. తాను ఎప్పుడైనా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రీచ్ నుంచి ఒక్క బండి తెచ్చుకున్నట్లు నిరూపిస్తే ప్రమాణానికి సిద్ధమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి తదితరాలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ హాఫీజుల్లా, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి డిఫెన్స్ అకాడమీ మొదటి ఏడాదిలోనే 20 మందిని జవాన్లు ఎంపిక



పీలేరు , జూన్ 13 ప్రభాతవార్త: తమకు దేశానికి సేవ చేసే భాగ్యం కల్గినట్లు గ్రామీణ ప్రాంతాలలోని యువతకు సైతం కల్పించాలనే ఉద్దేశంతో పీలేరులో అతి తక్కువ ఫీజు తొ సైనికులను అందించాలనే లక్ష్యంతో ఇద్దరు మిత్రులు మహర్షి డిఫెన్స్ అకాడమీ ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాలలోని యువతకు దేశ సేవతో పాటునిరుద్యోగాన్ని పారద్రోలేందుకు తాము ఈ అకాడమీని ఏర్పాటు చేశామని తొలి ఏడాదిలోనే 25మందికి శిక్షణ ఇవ్వగా అందులో 22 మంది విద్యార్థులు ఆర్మీ కి సెలెక్ట్ కావటం ఆనందంగా ఉందని ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ మురళీ లు తెలిపారు. ఈ విజయోత్సవ సంబరాలు అత్యంత ఘనం గా నిర్వహించుతున్నామని తెలిపారు.

## సర్ ప్రక్రియలో గందరగోళం నివారించాలి

### బిఎల్ఓలకు సాంకేతిక శిక్షణ అవసరం

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్



మదనపల్లె, జూన్ 13 ప్రభాతవార్త : సర్ ప్రక్రియలో గందరగోళం నివారించి, బిఎల్ఓలకు తక్షణ సాంకేతిక శిక్షణ అవసరమని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల యంత్రాంగంపై ఉందన్నారు. సర్ ప్రక్రియలో బూత్‌లెవల్ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించాలన్నారు. నామమాత్రపు శిక్షణతో బిఎల్ఓలు క్షేత్రస్థాయికి వెళ్ళడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను అనుసంధానించే ప్రక్రియలో పొరపాట్లు చోటు చేసుకోవడం, ఈఆర్ఎంఎస్‌లో డేటా నమోదు సమస్యలు, యాప్‌లో సాంకేతిక లోపాలు, విధి విధానాలపై స్పష్టత లేకపోవడం వల్ల అర్హులైన ఓటర్ల వివరాలు తప్పుగా నమోదయ్యే ప్రమాదం కనిపిస్తుందన్నారు. నెలరోజులు పాటు బిఎల్ఓలకు ఇతర పనులు అప్పగించకుండా సర్‌ప్రక్రియలోనే నిమగ్నం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి మేధావుల పోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి, ఎస్‌సిసెల్ నాయకులు ప్రసాద్‌బాబు, చిప్పిలి మల్లికార్జునరెడ్డి, ఈశ్వర్‌నాయక్, కేశవయాదవ్, నాగార్జుననాయుడు, జువేద్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలి

### సినీనటి శివాని నాగరం



అభినందిస్తున్న సినీనటి

మదనపల్లె, జూన్ 13 ప్రభాతవార్త : 18ఏళ్ళు నిండిన యువతీ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానంచేసి ప్రాణదాతలు అవ్వాలని సినీనటి శివాని నాగరం తెలిపారు. శనివారం ఆమె మదనపల్లెకు విచ్చేసిన సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. 14న ఆదివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ముందస్తుగా రక్తదాతలు అందరికి ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. హెల్పింగ్ మైండ్స్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఉద్దేశించి ఆమె అభినందించారు. ఈ సందర్భంగా మదనపల్లెకు విచ్చేసిన లిటిల్‌హార్ట్స్ ఫేమ్ సినీనటి శివాని నాగరంను హెల్పింగ్ మైండ్స్ బృందం మర్యాదపూర్వకంగా కలసి సేవా కార్రక్రమాల గురించి వివరించారు. అనంతరం హెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్, సంస్థ సభ్యుడు కమ్మల ఆనంద్, బ్లడ్ డ్రాప్ పోస్టర్లను ఆవిష్కరించిరు. ఆదివారం మెట్రో కాంప్లెక్స్ వద్ద ఉచిత రక్త వర్గీకరణతో పాటు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## టాటా ఏస్ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు



మదనపల్లె క్రైం, జూన్ 13 ప్రభాతవార్త. ములకలచెరువు మండల పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పాత ములకలచెరువు గ్రామానికి చెందిన రాజప్ప (36) తన భార్య గాయత్రితో కలిసి వ్యక్తిగత పని నిమిత్తం బురుజుపల్లికి వెళ్లారు. అక్కడ పని ముగించుకుని తిరిగి తమ స్వగ్రామానికి బైక్‌పై వస్తుండగా బురుజుపల్లె సమీపంలో ఎదురుగా వచ్చిన టాటా ఏస్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజప్పకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, బాధితుడిని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ములకలచెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సాకారం చేస్తాం

మొదటి పేజీ తరువాయి

దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి మంత్రి పార్థసారథి ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో హౌసింగ్ పథకం అమలులో అనేక లోపాలు, అక్రమాలు చోటుచేసుకోవడంతో వేలాది మంది పేదలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయించకపోవడం, నిర్మాణాలు మధ్యలో నిలిచిపోవడం, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వంటి సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టాయని చెప్పారు. బొల్లవరం హౌసింగ్ లేఅవుట్‌లో అనేక ఇళ్లు అసంపూర్తిగా ఉండటంతో లబ్ధిదారులు ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిలిచిపోయిన గృహ నిర్మాణాలను తిరిగి గాడిలో పెట్టేందుకు చర్యలు ప్రారంభించిందన్నారు. నిర్మాణాలు పూర్తిచేసే లబ్ధిదారులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని రామేశ్వరం, బొల్లవరం, మీనాపురం లేఅవుట్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, అంత ర్గత రహదారులు వంటి మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. హౌసింగ్ పథకానికి సంబంధించిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మెప్మా మహిళా సంఘాల నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఆరోప ణలను ప్రభు త్వం సీరియస్‌గా తీసుకుందని, విచారణలో వాస్తవాలు బయటపడితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వి.ఎస్ ముక్తియార్, వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వర్ రెడ్డి ఏపీ వక్ఫ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్ టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ టిడిపి పార్లమెంట్ కార్యదర్శి తలారి పుల్లయ్య, టిడిపి నాయకులు రసూల్ గౌస్, తలారి రమేష్ మార్తల గురువిరెడ్డి,బోనం గురువి రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీఓ శిరీష, హౌసింగ్ సీఈ వేణుగోపాల్, జిల్లా హౌసింగ్ పీడి రాజారత్నం, తహశీల్దార్ ఉదయ భాస్కర్, హౌసింగ్ డీఈలు సంబందిత శాఖల అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగుల చెరువు

మొదటి పేజీ తరువాయి



వదిలేయడంతో చుట్టూ ఆక్రమణలు భారీ ఎత్తున జరిగాయి. 2024లో అప్పటి ప్రభుత్వం నాగులచెరువు సుందరీకరణకు నిధులు కేటాయిస్తే అప్పటి డిఈ వేణు గోపాల్‌రెడ్డి చుట్టూ ఉన్న ఆక్రమణదారుల వద్ద పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుని చెరు వును కబ్జాదారులకు కట్టబెట్టినట్లు సమాచారం. దీనిపై విచారణ జరపాలని వామ పక్షాలు అప్పట్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిని ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వాలు మారినా నాగుల చెరువు ఆక్రమణలు ఆగడం లేదు. ఉన్నతాధికారులు దృష్టిపెడతారనుకుంటే వారు కూడా వదిలేస్తున్నారు. ఎవరూ పట్టించుకోకపోవడం వల్లే బద్వేలు లో ఉన్న నాగుల చెరువు, బయనపల్లె, భాకరాపేట చెరువులన్ని గత ఇరిగేషన్ డిఈ అదికారి వల్లె ఆక్రమణకు గురైనట్లు బద్వేలులో చెప్పుకొస్తున్నారు.

**నాగుల చెరువును దోచుకుంటున్నారు:**

**సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటి సభ్యులు చంద్రశేఖర్**

సర్వే నెంబరు 1168లో 180 ఎకరాలు పైబడి నాగుల చెరువు ఉన్నప్పటికీ ఇప్పటికే 25 శాతం వరకు గత ఇరిగేషన్ డిఈ ఆక్రమణదారులకు దోచిపెట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఓ ప్రముఖ వ్యాపారికి చెరువును ఆనుకుని 2.75 ఎకరాల భూమి ఉండగా ఇప్పుడు అది 4 ఎకరాలకు చేరింది. అలాగే ఒక వ్యక్తి ఏకంగా నాగుల చెరువును రిజిష్టర్ చేయించారు. ఒక రెవెన్యూ అధికారి భర్త చెరువును ఆక్రమించి అందులో వ్యాపార ం చేస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ వందలాది మంది చెరువును ఆక్రమించినా అధికారులు పట్టించుకోవడంలేదు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి

**ఎడ్యుకేషన్ జూన్ 13 ప్రభాతవార్త :**

2010 టెట్ నోటిఫికేషన్ కు ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి ఉత్తీర్ణత నియమం నుండి శాసనంలో మార్పు ద్వారా మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకట సత్యనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2023 సంవత్సరంలోనే ప్రకటించాల్సిన పిఆర్సి కమిటీని వెంటనే ఏర్పాటు చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర సహాధ్యక్షులు వేల్పుల రామాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్జిత సెలవులు తదితర బకాయిలు నిర్దిష్ట కాలపరిమితితో వెంటనే చెల్లించాలని, గత సంవత్సరం బదిలీ పొంది రిలీవ్ కాని ఉపాధ్యాయుల స్థానాల్లో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను ఏర్పాటు చేసి వెంటనే వారిని రిలీవ్ చేయాలని కోరారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ హై స్కూల్ ప్లస్ పాఠశాలల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురులక్ష్మి, కవిత, జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, బాలకృష్ణుడు, నాగమునీశ్వర్ రెడ్డి, పరబ్రహ్మ రెడ్డి, చెన్నకృష్ణయ్య, జనార్దన్ రాజు, చెన్నకేశవరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చిన్న రెడ్డయ్య, గోవిందమ్మ, నాగరాజు నాయక్, రవీంద్ర నాయుడు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో మెరిసిన ఆణిముత్యం.

**తంబళ్లపల్లె జూన్ 13 ప్రభాతవార్త ః**

నియోజకవర్గ కేంద్రంలోని మోడల్ స్కూల్ ఏర్పాటు నుండి ప్రతి ఏటా టెన్త్ విద్యార్థులు ట్రిబుల్ ఐటీకి ఎంపిక కావడం పరిపాటి. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో ఓ విద్యార్థిని టెన్త్ లో అసమాన ప్రతిభ కనబరిచి శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీకి ఓ ఆణిముత్యం ఎంపికై పాఠశాలకు ఆదర్శంగా నిలిచింది. మోడల్ స్కూల్లో తంబళ్లపల్లెకు చెందిన బి. ఆశ గత టెన్త్ క్లాస్ పరీక్షల్లో 541/600 మార్కులు సాధించడంతో ఆ బాలిక శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీకి ఎంపికైంది. ఆశ ట్రిబుల్ ఐటీ ఎంపికపై మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, అధ్యాపక బృందం, పాఠశాల కమిటీ బృందం ఆశ ను ప్రశంసలతో ముంచెత్తారు. మోడల్ స్కూల్ నుండి ఆశ ట్రిబుల్ ఐటీ ఎంపిక పై ఎంఈఓలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు లు ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం చేసిన కృషిని అభినందిస్తూ ఇదే వరవడితో భవిష్యత్తులో విద్యార్థుల ఉన్నతికి సహకరించాలని ఆకాంక్షించారు.

## కష్టాల్లో ఉన్నవారికి
# ఆపన్నహస్తం సీఎం సహాయ నిధి

**ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి**

**పీలేరు జూన్ 13 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని కలికిరిలో నగరిపల్లి లో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 21 చెక్కులను పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శనివారం బాధిత కుటుంబాలకు అందజేశారు. కలికిరి నగరిపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు 21 చెక్కులకు గాను 20, లక్షల 13, వేల 365 రూపాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వివిధ కారణాల"అనారోగ్యం, ప్రమాదాలతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఆసరాగా నిలుస్తోంది. ప్రభుత్వం ఎల్లప్పుడూ బాధితులకు అండగా ఉంటుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. మీ కష్టాల్లో మేమున్నామనే భరోసా ఇస్తున్నామని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.



బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే నల్లార కిషోర్ కుమార్ రెడ్డి

## నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి



**నందలూరు, జూన్ 13 ప్రభాతవార్త :**

మండలంలోని ఆర్ఎంపీ కేంద్రాలను వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల వైద్యాధికారి డాక్టర్ శరత్ కమల్ నేతృత్వంలో ఈ తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా ఆర్ఎంపీలు ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రథమ చికిత్సా సేవలు మాత్రమే అందిస్తున్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించారు. అనుమతులు లేకుండా అల్లోపతి వైద్యం, ఇంజక్షన్లు, ఐవీ ఫ్లూయిడ్స్ వినియోగంపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. అలాగే కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బోర్డులపై ఖిడాక్టర్ఖి అనే పదాన్ని అనధికారికంగా ఉపయోగిస్తున్నారా లేదా, ప్రభుత్వం గుర్తించిన ప్రథమ చికిత్సా శిక్షణ సర్టిఫికెట్లు ప్రదర్శిస్తున్నారా లేదా అనే విషయాలను కూడా పరిశీలించారు. నిబంధనలను ఉల్లంఘించి పరిమితికి మించి వైద్య సేవలు అందిస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటనారాయణ, ఆరోగ్య పర్యవేక్షకుడు సునీల్, ఆరోగ్య సహాయకుడు మధుసూదన రెడ్డి, ఎంఎల్హెచ్పీ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఫుట్‌పాత్ ఆక్రమణలు, రోడ్లపై అడ్డంగా పార్కింగ్‌లపై ట్రాఫిక్ పోలీసుల కొరడా**

**పులివెందుల పట్టణంలో సి.ఐ ప్రసాదరావు ఆధ్వర్యంలో తనిఖీలు**

**పులివెందుల, జూన్ 13 , ప్రభాతవార్త :**

పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్న అక్రమ పార్కింగ్‌లు, ఫుట్‌పాత్ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సి.ఐ జి. ప్రసాదరావు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పులివెందుల డీఎస్పీ మురళి సూచనలతో శనివారం ఉదయం పట్టణంలోని పూల అంగళ్ల సర్కిల్ నుంచి పాత ఆర్టీసీ సర్కిల్ వరకు ట్రాఫిక్ సిబ్బందితో కలిసి సీఐ ప్రసాదరావు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. రోడ్లకు అడ్డంగా నిలిపిన వాహనాలను తొలగించడంతో పాటు ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన దుకాణాలు, తోపుడు బండ్లు, పండ్ల గంపలను క్రమబద్ధీకరించారు. రోడ్లపై వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా పార్కింగ్ చేయవద్దని వాహనదారులకు సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రసాదరావు మాట్లాడుతూ షాపుల ముందు, రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలు నిలిపి పాదచారులకు, ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే జరిమానాలు విధిస్తామని తెలిపారు. కొంతమంది దుకాణదారులు తమ వస్తువులను రోడ్డుపై ఉంచి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారని, వెంటనే వాటిని తొలగించాలని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు నిరంతర తనిఖీలు కొనసాగుతా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



తనిఖీ చేస్తున్న సిఐ ప్రసాద్ రావు

## ఆటోలో నుంచి పడి మహిళ మృతి

**వీరపునాయన పల్లి జూన్ 13 ప్రభాతవార్త :**



వీరాపునాయనపల్లి గ్రామానికి చెందిన ఆవుల శివ రాజ్యలక్ష్మి (21) ఆటోలోంచి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర రక్త గాయాలయి కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై బీవీ కృష్ణయ్య తెలిపారు రోజువారి కూలీ పనులకు వెళుతూ ఉండేదన్నారు. రోజువారి మాదిరే ఈరోజు కూడా బాలయ్య గారి పల్లెకు కూలి పనికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదంలో ఈమె మృతి చెందిందని తెలిపారు. ఈమె భర్త పవన్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

## 30 ఏళ్ల సేవకు దక్కని గుర్తింపు

**మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల ఆవేదన**

**కడప కార్పొరేషన్ జూన్ 13 ప్రభాతవార్త:**



కడప కార్పొరేషన్లలో దశాబ్దాలుగా ప్రజల సేవలో తరిస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆర్సిపి నగర కమిటీ నాయకుడు, కార్మిక నేత ఎస్.ఎమ్.డి. ఖాసిం ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 నుండి 30 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో వెట్టి చాకిరీ చేస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. శనివారం కడపలో ఆయన మాట్లాడుతూ జీవిత కాల సేవకు గౌరవం15 నుండి 30 ఏళ్ల సర్వీసు ఉన్న కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ. 15వేల జీతాలతో కుటుంబాలు గడవడం కష్టంగా ఉందన్నారు. వేతనాలను వెంటనే సవరించాలనీ కోరారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వ్యవస్థ రద్దు చేయాలని, ప్రభుత్వమే నేరుగా కార్మికులకు భద్రత కల్పించాలన్నారు. ఆప్కోస్ ద్వారా కేవలం జీతాలు ఇవ్వడమే కాకుండా, ఉద్యోగ భద్రతపై స్పష్టత ఇవ్వాలనీ కోరారు.

# వసతి గృహాల్లో దోమల నివారణకు ఆల్ఫా సైపర్‌మెత్రిన్ స్ప్రేయింగ్

**పులివెందుల, జూన్ 13 , ప్రభాతవార్త :**

మలేరియా వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల నియంత్రణకు ఆరోగ్య శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అరిపుల్లా ఆదేశాల మేరకు పులివెందుల సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని పలు ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లోని గదులు, వరండాలు, మరుగుదొడ్లు, వంటశాలలు, పరిసర ప్రాంతాలు, దోమలు ఆశ్రయించే ప్రదేశాల్లో 'ఆల్ఫా సైపర్‌మెత్రిన్' మందుతో స్ప్రేయింగ్ చేశారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల, గాయత్రినగర్‌లోని బీసీ కళాశాల వసతి గృహం, నల్లపురెడ్డిపల్లె బీసీ బాలుర వసతి గృహం, సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాల్లో ఈ కార్యక్రమం చేపట్టారు.సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల ఉత్పత్తి అధికమయ్యే అవకాశం ఉన్నందున వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తుగా స్ప్రేయింగ్ చేపట్టినట్లు తెలిపారు. ఆల్ఫా సైపర్ మెత్రిన్ మందు ప్రభావం 8 నుంచి 10 వారాల వరకు ఉంటుందని, స్ప్రేయింగ్ చేసిన గోడలను తుడవడం లేదా వాటిపై సున్నం వేయడం చేయరాదని వసతి గృహ సిబ్బందికి సూచించారు. అలాగే పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, నీటి నిల్వ పాత్రలను వారానికి ఒకసారి శుభ్రం చేయాలని సూచించారు. పనికిరాని డబ్బాలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు వంటి దోమల పెరుగుదలకు కారణమయ్యే వస్తువులను తొలగించాలని, రాత్రివేళల్లో దోమతెరలు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త గోపాల్ నాయక్, ఆశా కార్యకర్త శిరీషతో పాటు ఆయా వసతి గృహాల సిబ్బంది పాల్గొన్నారు.



సైపర్‌మెత్రిన్ స్ప్రేయింగ్ చేస్తున్న వైద్య సిబ్బంది

## నేడే మానవతా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారామ్

**సుండుపల్లె, జూన్ 13,ప్రభాతవార్త :**

మండల మానవతా సమావేశము ఏర్పాటు చేయడం జరుగుతుందని మానవతామ మండల చైర్మెన్ గంగిరెడ్డి తెలియజేసాడు. 14వ ఆదివారం తేదీన ఉదయం 10 గంటలకు 2026, 27 సంవత్సరమునకు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం మండల ప్రాథమిక పాఠశాల సుండుపల్లి వద్ద ఏర్పాటు చేయడమైనదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష ఉపాధ్యక్ష సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన తెలియజేసాడు.

## ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు తనిఖీ



**కాశి నాయన జూన్ 13 ప్రభాతవార్త :**

మండల ప్రజా పరిషత్ కార్యాలయమును గౌరవ జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యా నిర్వహణ అధికారి సి సుబ్రహ్మణ్యం ఆకస్మిక తనిఖీ చేశారు రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది పనితీరుపై సలహాలు సూచనలు ఇచ్చి మండలాన్ని అభివృద్ధి పదం వైపు తీసుకెళ్లాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్‌లో భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

**: డీసీసీబీ చైర్మన్‌కు సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ వినతి**

**బద్వేల్, జూన్ 13, ప్రభాతవార్త**



బద్వేల్ పట్టణంలోని పబ్లిక్ పర్పస్ స్థలాలు, రోడ్లు, కల్వర్టులపై జరిగిన ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు ఉమ్మడి కడప జిల్లా డీసీసీబీ బ్యాంకు చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డిను కలిసి వినతిపత్రం సమర్పించారు. శనివారం ఆయన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ బద్వేల్ పట్టణ కేంద్రంలోని సుమారు 80కిపైగా సర్వే నంబర్లలో ఉన్న పబ్లిక్ పర్పస్ స్థలాలు, రోడ్లు, కల్వర్టులు ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపించారు. కొంతమంది ప్రభావశీలులు అధికార పార్టీ ముసుగులో ప్రభుత్వ భూములను ఆక్రమించి లక్షల రూపాయలకు విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నారన్నారు. వినతిపత్రానికి స్పందించిన మంచూరి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆక్రమణదారులు ఏ పార్టీకి చెందిన వారైనా ఉపేక్షించబోమని, ఈ అంశాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆక్రమణల తొలగింపునకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్. చంద్రశేఖర్ మాట్లాడుతూ మడకలవారిపల్లె, గోపవరం, సి.కొత్తపల్లె, చెన్నంపల్లి తదితర ప్రాంతాల్లోని పలు సర్వే నంబర్లలో ప్రభుత్వ భూములు, రోడ్లు, చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపించారు. రెవెన్యూ అధికారుల సహకారంతో కొందరు ప్రభుత్వ భూములపై కంచెలు వేసి అక్రమంగా స్వాధీనం చేసుకుంటున్నారని విమర్శించారు. అలాగే నాగులచెరువు, భాకరాపేట, బయనపల్లె, చింతలచెరువు, చెన్నంపల్లి, పుట్టాయపల్లె, గొడుగునూరు ప్రాంతాల్లో చెరువుల ఆక్రమణలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. ఇప్పటికే తహసీల్దార్ నుంచి జాయింట్ కలెక్టర్ వరకు పలు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ చర్యలు కనిపించడం లేదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌తో చర్చించి భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వ భూములను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులు డీసీసీబీ చైర్మన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, నియోజకవర్గ కమిటీ సభ్యులు విజయరావు, కే. బాబు, నారాయణ, జయరామరాజు, రామరాజు, గంటా మహబూబ్‌బాషా, పట్టణ కమిటీ సభ్యులు చెన్నయ్య, సలీం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## దూప దీప నైవేద్యం సమర్పణ

**సుండుపల్లె, జూన్ 13,ప్రభాతవార్త :**

మండలం పరిధిలోని ముడుంపాడు గ్రామం ఎంజెఆర్ కాలనీ ఆరోగ్యపురములో వెలిసిన శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయము నందు శనివారం స్వామివారికి అభిషేకము, పూల అలంకరణ, ధూప దీప నైవేద్యం సమర్పించి మహా హారతి ఇవ్వడం జరిగినదని ఆలయ అర్చకుడు అమృనాయక్ తెలియజేసాడు. దేవాలయంలో ఉన్నటువంటి మహాగణపతి స్వామి వారికి ఆంజనేయ స్వామి వారికి గరుడ స్వామి వారికి తులసి మాతకి పూల అలంకరణ అనంతరం వారికి ధూప దీప నైవేద్యం సమర్పించి మహా హారతి ఇవ్వడం జరిగినదని వచ్చిన భక్తులు తలలీలలు సమర్పించుకున్నారు వారికి గోత్ర నామాల తో ఆశీర్వాద వచనాలు ఇచ్చి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగినది.

## ఐఐటీ 27వ ర్యాంకు సాధించిన
## బంజారా విద్యార్థికి ఘన సన్మానం



**వేంపల్లె: జూన్ 13 ప్రభాతవార్త**

మండలంలోని బక్కన్నగారిపల్లె గ్రామానికి చెందిన బంజారా గిరిజన విద్యార్థి ధార్మిక్ వెంకట్ నాయక్ ఐఐటీ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా 27వ ర్యాంకు సాధించి చెన్నై ఐఐటీలో సీటు పొందారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన విద్యార్థి దేశవ్యాప్తంగా అత్యుత్తమ ర్యాంకు సాధించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. బక్కన్నగారిపల్లె గ్రామం నుంచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం వేంపల్లె మండలానికే గర్వకారణమని ఆయన కొనియాడారు. ధార్మిక్ వెంకట్ నాయక్ భవిష్యత్తులో ఇదే కృషి, పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి సివిల్ సర్వీసెస్‌లో ప్రతిభ కనబరిచి ఐఏఎస్ అధికారి కావాలని ఆకాంక్షించారు. తన గ్రామానికి, మండలానికి మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అవసరమైతే తనను సంప్రదించాలని, విద్యార్థి ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**దువ్వూరు, జూన్ 13, ప్రభాతవార్త:**



విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారి సర్వీస్ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఏపీ ట్రేడ్ విద్యుత్ యూనియన్ నాయకులు నాయబ్ రసూల్, నాగసుబ్బయ్య, శీలం సుబ్బరాయుడులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ శాఖలో మూడు టిఏ బకాయిలు రావాల్సి ఉందని ఇంతవరకు వాటిని మంజూరు చేయలేదన్నారు. విద్యుత్ పిఆర్సిని ప్రకటించాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అందుబాటులోకి తేవాలని, ప్రమోషన్లు కల్పించాలని, జూనియర్ లైన్ మెన్లకు వెంటనే రెగ్యులర్ లైన్ మెన్ లుగా నియమించాలన్నారు. విద్యుత్ శాఖలో పని చేస్తున్న ప్రతి కార్మికునికి కోటి రూపాయలు భీమా సౌకర్యం కల్పించాలన్నారు. వీటి డిమాండ్ల కొరకు ఈనెల 15వ తేదీ సోమవారం కడప విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్నామని ఈ కార్యక్రమానికి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, రెగ్యులర్ కార్మికులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు నాగమల్లయ్య, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా
## సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన



**తంబళ్లపల్లె జూన్ 13 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండల కేంద్రంలో తాసిల్దార్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు వీఆర్వో నాగరాజు ఆధ్వర్యంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ సర్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఖచ్చితమైన ఓటరు జాబితాలను నిర్ధారించే లక్ష్యంతో చేపట్టిన ఈ సవరణ ప్రక్రియ ఆమోదయోగ్యమన్నారు. సోమవారం నుండి ఎన్యుమరేషన్ ఫామ్ ఇస్తారని జూన్ 1 నుండి 15 వరకు జరిగే ఈ ప్రక్రియ అనంతరం జూలై 21వ తేదీ తర్వాత కొత్త ఓటరు నమోదు జరుగుతుందని తెలిపారు. జూలై 14వ తేదీ వరకు ఎటువంటి సవరణలు ఉండవని జూలై 15 తర్వాత చిరునామా ఫోటో తదితర అంశాలతో మార్పులు చేర్పులు చేసుకోవచ్చని చెప్పారు. రెండు చోట్ల ఓటు ఉన్న వారు ఒకచోట తొలగించుకొని ఒకే చోట ఉంచుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారు కేవలం జనాభా లెక్కల్లో మాత్రమే ఉంటారని వారికి ఓటు హక్కు ఉండదని తెలిపారు. సర్ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఒక్క ఓటరు తమ యొక్క పాస్పోర్ట్ సైజ్ ఫోటోను బిఎల్ఓ లకు అందజేయాలని తెలిపారు. ఆయన వెంట వీఆర్ఏలు ఉన్నారు.

## ప్రజలను భయభ్రాంతులను చేస్తే తాటతీస్తా

**సిద్ధవటం, జూన్ 13 ప్రభాతవార్త**



రౌడీ షీటర్లు ప్రజలను భయభ్రాంతులు చేస్తే తాటతీస్తా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో ఆయన శనివారం మాట్లాడుతూ కడప జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం ఒంటిమిట్ట, సిద్ధవటం, నందలూరు మండలాల్లో రౌడీ షీటర్లు ఒకరి భూమి లాక్కొని దౌర్జన్యాలు చేసి ప్రజలను భయభ్రాంతులను చేస్తే తోక కట్ చేస్తానని సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు రౌడీ షీటర్లు ఎక్కడైనా రౌడీయిజం గూండా గిరి గలాటాలు సృష్టించి ప్రశాంతంగా ఉన్న పల్లె ప్రాంతాలలో రగడ చేస్తే సమాచారం తెలపాలని తెలిపారు రాబోయే స్థానిక ఎలక్షన్లో రౌడీ షీటర్లు మంచి ప్రవర్తనతో ఉండాలని రౌడీ షీటర్లకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల ఎస్సై హారిక స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలు నిబంధనలు పాటించాలి

**దువ్వూరు, జూన్ 13, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో ఉన్న ప్రథమ చికిత్స కేంద్రాల ఆర్ఎంపీలు ప్రభుత్వం నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని లేనిచో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరులోని 8 ప్రథమ చికిత్స కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ పదమ చికిత్స కేంద్రాలు కేవలం స్వల్ప చికిత్స మాత్రమే చేయాలని పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అల్లోపతి వైద్యం చేయరాదన్నారు. అలాగే రోగులకు సూదులు, సెలైన్ బాటిళ్ల ఎక్కించడం చట్ట విరుద్ధం అన్నారు. డాక్టర్ అనే పదం వాడరాదని కేవలం ప్రథమ చికిత్స సర్టిఫికెట్ మాత్రమే ఉండాలన్నారు. ఆర్ఎంపీ కేంద్రాల్లో మంచాలు, నెబులేజర్లు వంటివి ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. అల్లోపతి వైద్యం ఎటువంటి సమయంలో చేయరాదని అలాగే సర్జరీలు, అబార్షన్లు వంటివి జరిగాయని తెలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సురేష్, రాజగోపాల్, వీరాంజనేయులు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించిన
# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**వేంపల్లె జూన్ 13 ప్రభాతవార్త**





ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ 2026,27 విద్యా సంవత్సర ప్రవేశాలకు విడుదల చేసిన ప్రొవిజనల్ ఎంపిక జాబితాలో వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు సీట్లు సాధించారు. నందిబత్తిని శివకేశవ 575 మార్కులతో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి, ఎక్కలూరు పూజ 587 మార్కులతో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి, బి. పావని 574 మార్కులతో ఒంగోలు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించిన విద్యార్థులను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగాంజనేయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఉన్నత విద్యావకాశాలను అందిపుచ్చుకోవడం పాఠశాలలకు గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## గొడ్డలి పార్టీ మాటలను ప్రజలు నమ్మరు

**ఒంటిమిట్ట జూన్.13 ప్రభాతవార్త**



గొడ్డలి పార్టీ మాటలను ప్రజలు ఎప్పటికీ నమ్మరని రాష్ట్ర మాజీ కల్లుగీత డైరెక్టర్, మరియు మండల టిడిపి సీనియర్ నాయకుడు కొమర. వెంకట నరసయ్య శనివారం అన్నారు. ఆయన విలేకరుల సమావేశం మాట్లాడుతూ గొడ్డలి పార్టీ మాటలను ప్రజలు ఎప్పటికీ నమ్మరని అప్పటి పరిపాలనకు ప్రస్తుత 2 సంవత్సరాల టిడిపి పరిపాలనకు వ్యత్యాసం బాగా గమనిస్తున్నారన్నారు. వైసీపీ పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి మచ్చుకైనా కనపడలేదన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల్లో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకొని 6 హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకుందన్నారు. ఓర్వలేని వైసిపి అధినేత, పార్టీ నాయకులు రెండేళ్ల పరిపాలనలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రజలకు వంచన చేసిందనడం రోడ్డుమీదికి ఎక్కడం చూస్తూ, వింటూ ఉంటే హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. అమరావతి రాజధాని అభివృద్ధి చూడలేక అడ్డుకునేందుకు వైసిపి అధినేత, నాయకులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.రెండు సంవత్సరాల టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు వంచనకు గురయ్యారంటూ వైసిపి నాయకులు రోడ్లెక్కి చేస్తున్న నినాదాలను రాష్ట్ర ప్రజలు ఎవరు నమ్మరని గతించిన ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసం గమనిస్తున్నారని సమావేశంలో ఆయన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు డాక్టర్ జి. శివకుమార్, పాముూరు సుబ్రహ్మణ్యం, మామిళ్ళ. ఈశ్వరయ్య, మురళీమోహన్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాజనాలబండ దేవస్థానం
## పర్యవేక్షకుడి ఆకస్మిక మృతి

**చౌడేపల్లి జూన్ 13 ప్రభాతవార్త**

సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండ దేవస్థానం టీటీడీ తరఫున పర్యవేక్షకుడు భాను ప్రకాష్ (25) ఆకస్మికంగా మృతి చెందాడు. పీలేరు మండలానికి చెందిన ఆయన తిరుపతిలో కాపురం ఉంటున్నాడు ఈ క్రమంలో భాను ప్రకాష్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు అయితే మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది కాగా రాజనాల బండ టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ మరణించడం పట్ల పలువురు సంతాపాన్ని వ్యక్తం చేశారు భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఆయన తనదైన ముద్రను వేసుకున్నాడు. అకస్మాత్తుగా మరణించడంతో స్థానికులు రాజనాలబండ అర్చకులు శోక సముద్రంలో మునిగిపోయారు.

# ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేయడం తగదు

టెట్ రద్దుకై చట్ట సవరణకు కృషి చేయాలి.

పిఆర్సీ అమలు, సిపిఎస్ రద్దుపై స్పందించాలి.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా



**ఎడ్యుకేషన్ జూన్ 13 ప్రభాతవార్త:**

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం మాట తప్పిందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు విమర్శించారు. శనివారం కడపలోని యుటిఎఫ్ భవన్ లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.. ప్రతిపక్ష హోదాలో కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలిచ్చారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే 12వ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయ మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఆర్థిక బకాయిలను నిర్ణీత గడువులోగా చెల్లిస్తామని, డిఏలను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లయినా హామీల అమలులో చిత్తశుద్ధి కనపరచడం లేదన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై మొసలి కన్నీరు కార్చిన కూటమి పెద్దలు గద్దెనెక్కగానే ఉద్యోగుల సమస్యలను విస్మరించడం ఏంటని ప్రశ్నించారు. సకాలంలో డిఏలు చెల్లించకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎలా జీవిస్తారని ప్రతిపక్ష హోదాలో ప్రశ్నించిన కూటమి పెద్దలు నేడు నాలుగు డిఏ లను పెండింగ్లో ఉంచడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న కూటమి నేతలు ఆ వైపుగా ఒక్క అడుగు కూడా వేయకపోవడం దుర్మార్గమన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనే సుప్రీంకోర్టు ఆదేశాలపై పార్లమెంటులో చట్ట సవరణ చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఉద్యోగుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మందగిరి శనీశ్వరునికి ప్రత్యేక పూజలు

ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ

**సిద్ధవటం, జూన్ 13 ప్రభాతవార్త**

కడప చెన్నై జాతీయ రహదారి లోని మందగిరి శనేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మండలంలోని కనుమలోపల్లి గ్రామం సమీపన వెలిసిన శ్రీ మందగిరి శనీశ్వరుని ఆలయంలో త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ మాట్లాడుతూ త్రయోదశి సందర్భంగా శనీశ్వరునికి తైలాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించామని వివిధ దోషాలు ఉన్నవారు శనీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే శని గ్రహ తొలగిపోతుందని తెలిపారు మండల ఎస్సై హారిక ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## బిఎల్ఓలు 90 శాతం

# ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేయాలి



**సిద్దవటం జూన్ 13 ప్రభాతవార్త**

బిఎల్ఓలు 90 శాతం ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేయాలని రాజంపేట సబ్ కలెక్టర్ భావన ఆదేశించారు. మండలంలోని మాధవరం1 గ్రామ పంచాయతీ పార్వతీపురంలో శనివారం బిఎల్ఓ లు నిర్వహించిన ఓటర్ మ్యాపింగ్ ను సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్దవటం మండలంలో ఎంత శాతం మేరకు ఓటర్ మ్యాపింగ్ పూర్తయ్యిందని తహసీల్దార్ విజయ్ కుమార్ ను అడుగ్గా 77.8 శాతం పూర్తయ్యిందని తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిద్ధవటం మండలంలో శనివారం, ఆదివారం ఎలక్షన్ సంబంధించి స్పెషల్ కంపెండెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఈనెల 15 నుంచి రేపు నెల 14 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. బిఎల్ఓలు వారి పరిధిలోని పోలింగ్ స్టేషన్ లోని బూత్ లెవెల్ ఏజెంట్స్ సంప్రదించి ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. ఎస్ఐఆర్ కన్నా ముందు ఓటర్ మ్యాపింగ్ చేస్తున్నారని ఓటర్ మ్యాపింగ్ 90 శాతం పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## విద్యార్థిని సొసైటీ కార్యదర్శిచే సన్మానం



**పీలేరు జూన్ 13 ప్రభాతవార్త:**

ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న గ్యారంపల్లి జూనియర్ కళాశాలలో 2024 26 విద్యా సంవత్సరంలో ఇంటర్ ఎంపీసీ గ్రూప్ చదివిన ఎస్.మనోజ్ కుమార్ 988/1000 మార్కులు సాధించి రాష్ట్ర గురుకుల కళాశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు. గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ సమావేశంలో ఏపీ ఆర్ ఇ ఐ ఎస్ సొసైటీ కార్యదర్శి ఎ .కృష్ణమోహన్ సన్మానించారని గ్యారంపల్లి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం. చెన్నకేశవులు, డాక్టర్ రామకృష్ణాంజనేయులు ఒక ప్రకటనలో తెలియచేశారు. సంస్థ కార్యదర్శి విద్యార్థి మనోజ్ కుమార్ ను వారి తల్లిదండ్రులను సర్టిఫికెట్, షీల్డులతో సన్మానించారు. అదేవిధంగా వంద శాతం ఫలితాలు సాధించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .యం. చెన్నకేశవులును షీల్డు తో సన్మానించారు. సన్మాన కార్యక్రమం గుంటూరు జిల్లా తాడికొండ ఏపీగురుకుల పాఠశాలలో జరిగింది. ముఖ్య అతిథులుగా సంస్థ పూర్వ సెక్రటరీ నాగభూషణ శర్మ, రాములు హాజరయ్యారు. సన్మాన కార్యక్రమానికి డిప్యూటీ సెక్రటరీలు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, పాఠశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

**మదనపల్లె క్రైం, జూన్ 13 ప్రభాతవార్త.**

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మదనపల్లెలోని ఎన్జీఓ హోమ్‌లో శనివారం నిర్వహించిన యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉపాధ్యాయులందరికీ 2028 ఆగస్టు 31 లోపు టెట్ అర్హత తప్పనిసరి కావడంపై 30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు కూడా తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. విద్యాహక్కు చట్టం సెక్షన్ 23(1) సవరణకై కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరారు.ఈ సమస్యలపై యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలన్నారు. జూన్ 13 నుంచి 16 వ తేది వరకు రాష్ట్రంలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాల సమర్పణ, జూన్ 30 వ తేది మండల కేంద్రాల్లో ఒకరోజు నిరసన దీక్షలు, జూలై 2 వ తేది జిల్లా స్థాయిలో నిరాహార దీక్షలు, జూలై 15 వ తేది రాష్ట్రస్థాయి నిరాహార దీక్ష లు చేపడతామన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. జాబిర్, మోడల్ స్కూల్ రాష్ట్ర కన్వీనర్ పి.చంద్రశేఖర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. చంద్రశేఖర్, హేమలత, జిల్లా నాయకులు కృష్ణమూర్తి, ఆదినారాయణ, దావుద్దీన్, వెంకటరమణ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ముగిసిన భాగవత సప్తాహం



**వేంపల్లి: జూన్ 13 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేది నుండి నిర్వహించిన భాగవత సప్తాహం శనివారంతో ఘనంగా ముగిసిందని పులివెందుల భాగవత భక్త సమాజం అధ్యక్షులు చిన్న శివారెడ్డి తెలిపారు.ఈ నెల 7వ తేది నుండి 13వ తేదీ వరకు భాగవత సప్తాహం (భగవద్గీత పారాయణం) భక్తీ శ్రద్ధలతో ఘనంగా నిర్వహించామని తెలిపారు.పులివెందుల భాగవత భక్త సమాజం అధ్యక్షులు చిన్న శివారెడ్డి, ఉపాధ్యక్షులు పాపిరెడ్డి మాట్లాడుతూ శనివారం వేంపల్లె దుర్గమ్మ ఆలయంలో భాగవత సప్తాహం వ్యవస్థాపకులు రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్ర పుష్పం,కలశ పూజ అనంతరం కలశ ప్రదక్షిణ భక్తీ శ్రద్ధలతో నిర్వహించామన్నారు.అనంతరం భాగవత భక్త సమాజం సభ్యులను రవికుమార్ రెడ్డి, కుమారుడు ప్రీతం కుమార్ రెడ్డి,కోడలు వైష్ణవిని ఘనంగా సన్మానించారు.7 రోజుల పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం,రాత్రి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు రవికుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తాలీమ్‌ఏహునార్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ



**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త**

తాలీమ్‌ఏహునార్ పథకం కింద నిర్వహించిన ప్రతిభా పరీక్షలో ప్రొద్దుటూరుకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపికైన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, జిల్లా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, ప్రతిభ ఆధారంగా 250 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ముస్లిం విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 25 మంది విద్యార్థులు ఎంపిక కాగా, ప్రొద్దుటూరు నుంచి 9 మంది ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఎంపికైన విద్యార్థులకు మొమెంటోలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా పథకం అమలుకు కృషి చేస్తున్న వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి తమ కుటుంబాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఆరోపణలు చేసే ముందు అద్దంలో చూసుకోండి..

అవినాష్ రెడ్డికి టీడీపీ నేతలు మహబూబ్ బాష, విశ్వనాథ రెడ్డి సవాల్

ఆధారాలతో నిరూపించేం దుకు సిద్ధం

లీగల్ గానే మైనింగ్ పనులు

మీ పాలనలోనే విచ్చలవి డిగా జూదం

మున్సిపాలిటిలో పడకే సిన అభివృద్ధి




మాట్లాడుతున్న మహబూబ్ బాషా , ఎంపిటీసీ విశ్వనాథ రెడ్డి

**పులివెందుల, జూన్ 12, ప్రభాత వార్త :**

నియోజకవర్గ రాజకీయాల్లో మరోసారి విమర్శలు, ప్రతివిమర్శలతో వాతావరణం వేడెక్కింది. ఎంపీ అవినాష్‌రెడ్డి చేసిన ఆరోపణలకు రాష్ట్ర ఉర్దు, హాజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాష, ఎంపిటీసీ విశ్వనాథ రెడ్డి మండిపడ్డారు. ఆధారాలు లేకుండా విమర్శలు చేయడం ప్రజలు అంగీకరించరని, తాము చేసిన వ్యాఖ్యలను ఆధారాలతో నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గత రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ వైఎస్సార్సీపీ నేతలపై పలు ఆరోపణలు చేశారు. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల సమయంలో తమ వర్గీయులపై దాడులు, పోలీసు కేసులతో ఇబ్బందులు పెట్టారని, గత ఘటనలను ప్రజలు మరచి పోలేదని, రాజకీయాల్లో విమర్శలు చేసే ముందు గతాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ముగ్గురాయి మైనింగ్ వ్యవహారంపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని మహబూబ్ బాష తెలిపారు. చట్టబద్ధమైన అనుమతులు, లీజుల పరిధిలోనే మైనింగ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. గతంలో మైనింగ్ వ్యవహారాల్లో ఎవరికి ప్రయోజనం చేకూరిందో ప్రజలకు తెలుసన్నారు. ఇసుక విషయంలో కూడా గతంలో సామాన్యులు, నిర్మాణ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం తక్కువ ధరలకు ఇసుక అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం ఎంపిటీసీ విశ్వనాథ రెడ్డి మాట్లాడు తూ గత ఐదేళ్లలో మున్సిపల్ అభివృద్ధి పనుల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని, అవసరమైతే బయటపెడతానని సవాల్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే వ్యక్తి బీటెక్ రవి అని విశ్వనాథ రెడ్డి పేర్కొన్నారు. ఆయనపై చేస్తున్న విమర్శలు రాజకీయ ప్రేరేపితమన్నారు. ప్రజా ధనం కాపాడటమే తమ లక్ష్యమని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయం సాధిస్తారని మహబూబ్ బాష, విశ్వనాథ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పులివెందులలో మార్పు కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## 18న భూములు వేలం, హుండీ లెక్కింపు

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 13, ప్రభాతవార్త.**

రాజుపాలెం మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో గల శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సంజీవరాయ స్వామి, శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయాలకు గల భూములను కౌలుకు వేలంపాట, ఆలయాల లోని హుండీ లెక్కింపు 18వ తేదీన నిర్వహించనున్నట్లు ఈవో వెంకటరమణ తెలిపారు. దేవస్థాన భూములను 2026, 2029 వరకు మూడు సంవత్సరముల పాటు కౌలుకు వేలం పాటలో హెచ్చు పాటదారుడు దక్కించుకున్న వెంటనే మునుగుత్తను చెల్లించవలసి ఉంటుందని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**దువ్వూరు, జూన్ 13, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 3 సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు ఆదివారం అంతరాయం ఉంటుందని ట్రాన్స్ కో ఎఈ రాజకుమార్ తెలిపారు. 33/11 కేవీ విద్యుత్ తీగలు మరమ్మతులు చేస్తున్నామని అందులో భాగంగా జిల్లెల్ల, చిన్నసింగన పల్లె, కానగూడూరు విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో విద్యుత్ ఉదయం నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని దీనిని గమనించాలని కోరారు.

# పల్స్ పోలియో, స్టాప్ డయేరియాలను విజయంతం చేద్దాం

**వాల్మీకిపురం జూన్ 13 ప్రభాతవార్త:**

టి. బి. ముక్త్ భారత్ అభియాన్, మలేరియా మాసోత్సవాలు, స్టాప్ డయేరియా, పల్స్ పోలియో లను విజయవంతం చేద్దామని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి వారి ఆదేశాల మేరకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ చేరుకువారి పల్లి పి. హెచ్. సి. వైద్యులు డాక్టర్ గాయత్రి ఆధ్వర్యంలో తుమ్మగుంట గ్రామంలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమం లో భాగంగా హాజరైన తల్లులకు, ప్రజలకు అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ టి. బి.ముక్త్ భారత్ అభియాన్ 100రోజుల కార్యక్రమం లో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగత్రాగు వారిని, మద్యం సేవించు వారిని, గతంలో టి. బి. జబ్బు వచ్చి భాగైన వారిని, హెచ్. ఐ. వి. పాజిటివ్ వారిని, బి. ఎమ్. ఐ 18 కంటే తక్కువ ఉన్న వారిని, గర్భవతులను, షుగర్ ఉన్న వారిని, దీర్ఘకాలిక జబ్బులు ఉన్న వారిని గుర్తించి వారికి గళ్ళ పరీక్షలు నిర్వహించి, వారికి పాజిటివ్ వచ్చిన యెడల ఆరు నెలల చికిత్స ఉచితంగా ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. ప్రజలలో ఈ నెల రోజులు దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే మలేరియా జబ్బు పై మరియు ఫ్రైడే డ్రై డే పై అవగాహన కల్పిస్తారని అన్నారు. అనంతరం నినాదాలు చేస్తూ, ప్లాకార్డ్స్ ప్రదర్శన చేస్తూ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. స్టాప్ డేపరియా కార్యక్రమం ఈనెల 16 నుండి జులై 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆశా, ఏ. ఎన్. ఎమ్ లు ఇంటింటికి ఓ. ఆర్. ఎస్ పాకెట్స్ పంపిణీ చేస్తూ అతిసార వ్యాధి నివారణలో భాగంగా చేతుల శుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ నెల 28వ తేదీ నిర్వహించు పల్స్ పోలియో కార్యక్రమం లో అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. క్రమం తప్పకుండ యోగ చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, బాడీ ఫిట్నెస్ ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్. పి. హెచ్. ఈ. ఓ. నాగరాజు, పర్యవేక్షకులు షికామని ఏ. ఎన్. ఎమ్. భువనేశ్వరి ,అంగన్వాడీ టీచర్ సరస్వతి , ఆశాకార్యకర్తలు నీలావతి, అశ్విని, పార్వతి, ప్రజలు పాల్గొన్నారు.



## ఈ నీటి మడుగుకు మోక్షం లేదా!

**తంబళ్లపల్లె జూన్ 13 ప్రభాతవార్త ః**

నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల వద్ద తేలికపాటి వర్షాలకే నీటి మడుగులు ఏర్పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజల నుండి తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. ప్రతినిత్యం ఎంపీడీవో కార్యాలయం లో వెలుగు, ఉపాధి హామీ, హౌసింగ్ శాఖల కార్యాలయాలు ఉండి వందలాదిగా అధికారులతో పాటు ప్రజలు హాజరవుతుంటారు. కార్యాలయం ముందే నీటిమడుగు ఉండడంతో లోపలికి వెళ్లడానికి వారు పడే పాట్లు వర్ణనాతీతం. అయినా మాకెందుకులే అని అధికారులు, ప్రజా ప్రతినిధులు పక్కకు తప్పుకొని పోవడం విశేషం. మండల పరిషత్ కు పలు రకాల నిధులు మంజూరైన కార్యాలయం ముందు నీటిమడుగు మరమ్మత్తులకు నిధులు కేటాయించకపోవడంపై ప్రజలు విస్తు పోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నీటి మడుగు లేకుండా చర్యలు చేపట్టకపోతే అభాసుపాలు కావడం ఖాయం.

## వైభవంగా కొత్తగంగమ్మ తిరునాళ్ల

**పెండ్లిమర్రి, జూన్ 13, ప్రభాతవార్త:**

మండలంలోని తారపురెడ్డిపల్లె గ్రామంలో వెలసిన కొత్త గంగమ్మ తిరునాళ్ల శనివారం జరిగింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సమీపంలో భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం నిర్వహించారు. అమ్మవారిని పురవీధులలో ఊరేగించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా ఎస్సై తులసీ నాగప్రసాద్ తమ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వార్త
అన్నమయ్య జిల్లా
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
గుర్రంకొండ, కె.వి.పల్లె,
కలకడ బి.కొత్తకోట
ఇంటర్వ్యూ తేది : 17.06.2026
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086

## వేంకటేశ్వర స్వామికి విశేష పూజలు

**బద్వేల్ అర్బన్ ,జూన్ 13, ప్రభాతవార్త**

అధిక జ్యేష్ఠ మాసంలోని నాల్గవ శనివారం సందర్భంగా స్థానిక శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయ అంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వీరేశాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చనతో పాటు పలు రకాల ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేక దాతలుగా చంద్ర మోహన్, సతీమణి సుభాషిణి కుటుంబ సభ్యులు, విజిత కుమారి, కుమారుడు జశ్వంత్ సాయి కుటుంబ సభ్యులు, పాపి శెట్టి వీరాంజనేయులు, సతీమణి రాజేశ్వరి కుటుంబ సభ్యులు, సూర్యప్రభ, కుమారుడు సాయి కుమార్ కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అలాగే ప్రత్యేక ఉభయ దాతలుగా బొమ్మిదాయుల ఆదినారాయణ, సతీమణి సౌజన్య కుటుంబ సభ్యులు, కనమర్ల పూట మస్తాన్ రాజా, సతీమణి వసంతలక్ష్మి కుటుంబ సభ్యులు సేవలందించి స్వామివారి ఆశీస్సులు పొందారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించగా, ఆలయ సిబ్బంది ప్రసాదాలను పంపిణీ చేశారు. అధిక జ్యేష్ఠ మాసం సందర్భంగా నిర్వహించిన ఈ విశేష పూజలు భక్తి ప్రపత్తులతో ఘనంగా జరిగాయి.





## బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ

**బద్వేలు, జూన్ 13, ప్రభాతవార్త**

భారత ఎన్నికల సంఘం, న్యూఢిల్లీ మరియు చీఫ్ ఎలెక్షన్ అధికారి అమరావతి ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి కడప సూచనలతో నిర్వహిస్తున్న సర్ (ప్రత్యేక ముమ్మర సవరణ)2026 కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం శనివారం బద్వేల్ లోని రాఘవేంద్ర గ్రాండ్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నమోదు అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. చంద్రమోహన్, మాస్టర్ ట్రైనర్ సూచనలిస్తూ జూన్ 15 నుంచి జూలై 14 వరకు బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఏజెంట్లు అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. గ్రామాల నుంచి శాశ్వతంగా వలస వెళ్లినవారు, మరణించినవారు, ఒకటి కంటే ఎక్కువ ఓట్లు కలిగి ఉన్నవారు, వివాహం అనంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలను గుర్తించి వివరాలు అందించాలని కోరారు. అలాగే వృద్ధులు, నిరక్షరాస్యులకు ఎన్యూమరేషన్ ఫారమ్‌లను పూరించడంలో అవగాహన కల్పించాలని తెలిపారు. SIR-2026 ప్రధాన ఉద్దేశ్యం ఓటర్ల జాబితాను తప్పులులేని విధంగా శుద్ధి చేయడమేనని చెప్పారు. ప్రస్తుతం ఉన్న 2025 ఓటర్ల జాబితాను 2002 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేసి, ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసి డిక్లరేషన్ తీసుకుంటారని వివరించారు. బి ఎల్ ఓ యాప్ ద్వారా ఫారమ్‌లు ఎలా నమోదు చేయాలనే అంశంపై కూడా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇంటింటి సర్వే సమయంలో 18 సంవత్సరాలు పూర్తి చేసిన కొత్త ఓటర్లను కూడా నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. మ్యాపింగ్ కాని ఓటర్ల జాబితాను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించి, తగిన ఆధారాలు సమర్పించిన వారి వివరాలను పరిశీలించిన అనంతరం సెప్టెంబర్ 22, 2026న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్, బి.కోడూరు తహసీల్దార్లు ఏ. తిరుమలబాబు, ఏ.వి. రమణమ్మ, బద్వేల్ మున్సిపల్ కమిషనర్ హరినాథ్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వార్త
కడప జిల్లా
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
ఖాజీపేట, వల్లూరు, కమలాపురం,
చెన్నూరు, కడప కలెక్టరేట్,
చింతకొమ్మదిన్నె
ఇంటర్వ్యూ తేది : 17.06.2026
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086